


# విజయభాను





విశాఖపట్నం, గురువారం 11-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 183 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## దోచుకునేందుకే వారికి అధికార దాహం

### ప్రధాని నరేంద్ర మోదీ



జునాగఢ్: అవినీతి వ్యక్తుల పార్టీ కాంగ్రెస్ అనీ, డబ్బులు దోచుకునేందుకే ఆ పార్టీ అధికారం కోరుకుంటూ ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఐడీ దాడులను గుజరాత్‌లోని తరువాయి 2లో..

## ఏకపక్ష నిర్ణయాలు

## అప్రజాస్వామికం

### ఈసీ వ్యవహార శైలి సరికాదు

### ఈసీ కార్యాలయం వద్ద చంద్రబాబు ధర్నా



అమరావతి: ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఎన్నికల సంఘం చులకన కాకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హితవు పలికారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంటే తాము చూస్తూ కూర్చోలేమని స్పష్టం చేశారు. ఈసీ వ్యవహార శైలిపై బుధవారం సీఎం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి వినతి పత్రం అందించారు. ఎన్నికల ప్రధానాధికారిని కలవడం చరిత్రలో మొదటిసారి జరిగిందని చంద్రబాబు అన్నారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని 22 రాజకీయ పార్టీలు ఢిల్లీలో ఎన్నికల కమిషన్ తరువాయి 2లో..

## మట్టి పెళ్లలలో కూలిన బతుకులు

### ఉపాధి పనుల్లో విషాదం..

### 10 మంది దుర్మరణం

### సీఎం, మంత్రి శ్రీనివాస్ దిగ్భ్రాంతి..

### నారాయణపేట జిల్లాలో ఘటన



పూర్తి సమాచారం 2వ పేజీలో..




## ఓటరు చేతిలో నేతలరాతలు

- తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్‌కు సర్వంసిద్ధం
- పటిష్ట పోలీసు బందోబస్తు
- మద్యం, నగదు రవాణాకు అడ్డుకట్ట
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- వికలాంగులు, వయోవృద్ధులకు ఏర్పాట్లు
- మోనటరింగ్ సెల్ టీమ్‌తో పర్యవేక్షణ
- ఎన్నికల సామగ్రితో తరలివచ్చిన సిబ్బంది



హైదరాబాద్ / అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఏపీలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలతో పాటు తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాల్లో నేడు పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఏపీలో గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల్లో అధికారులు సిబ్బం దికి అందజేశారు. అనంతరం పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లకు ప్రత్యేక వాహనాల్లో బయల్దేరి వెళ్లారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తరువాయి 2లో..



# ఎపిఆర్‌జెసి డిసి 2019 దరఖాస్తు గడువు ఏప్రిల్ 15 వరకు పొడిగింపు

విజయనగరం : ఎపిఆర్‌జెసి ఆర్‌డిసి 2019 ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరుతేదీ ఏప్రిల్ 15 వరకు పొడిగించడం జరిగిందని ఎపిఆర్‌జెసి తాటిపూడి ప్రిన్సిపాల్ మరియు జిల్లా కోఆర్డినేటర్ పి.పుల్లయ్య తెలియజేశారు. ప్రవేశ పరీక్ష 2019 మేనెల 9వ తారీఖున నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకొనుటకు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు రుసుం 250 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్‌టికెట్ మేనెల1వ తేదీ నుండి 8వ తేదీ వరకు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు డౌన్‌లోడు చేసుకున్నహాల్‌టికెట్‌లను తీసుకుని పరీక్షకు హాజరు కాగలరని, పరీక్షలు జిల్లా కేంద్రంలో మే 9వ తేదీన ఉదయం10 గంటల నుండి 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.

# ఎన్నికల సామగ్రి తరలింపు



విజయనగరం: వి.వి.ప్యాట్లు, పోలింగ్ సామగ్రి, రూట్లు మేప్ బుధవారం సాయత్రానికి ఆయా కేంద్రాలకు అందాలని జిల్లా కలెక్టర్ ఎం.జవహర్ లాల్, పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ అరవింద కుమార్ శర్మ, జిల్లా ఎస్పీ దామోదర్, అసంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి, జె.సి. వెంకటరమణారెడ్డి బుధవారం సాయంత్రం పరిశీలించారు. టార్గెట్-90, విజయనగరం-90 లక్ష్యంగా ఓటింగ్ శాతం పెంచగలమన్న ధీమా వ్యక్తం చేశారు.

# నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి

## పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ కందివేలు

యానాం : పుదుచ్చేరి పార్లమెంటు ఎన్నికలలో నియమావళిని నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగులందరూ పనిచేయాలని పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ కందివేలు విజ్ఞప్తి చేశారు. స్థానిక మిని సివిల్ స్టేషన్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, బ్యాలెట్ యంత్రాలు, వీవీ ప్యాట్‌లను సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సామా భట్టాఛార్జి బసు, ఇతర అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో పరిశీలించారు. అనంతరం సమావేశపు హాలులో సెక్టరు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఇతర సీనియర్ అధికారులతో ఎన్నికల సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రధానమైన బ్యాలెట్ పత్రాలు అమరికి ప్రక్రియ మిని సివిల్ స్టేషన్ సమావేశ మందిరంలో రోజంతా నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీల కురాలు సామా భట్టాచార్జి బసు పర్యవేక్షణలో పరిపాలనాధికారి శివరాజ్ మీనా సూపరిండెంట్ పెసల సూర్యనారాయణ, బృందం ఈ ప్రక్రియ చేపట్టింది. 13వ అభ్యర్థి ఎస్ రంగవేలు పేరులో ఒక అక్షరం తప్పు రావడంతో సరిచేయడానికి గంటకు పైగా సమయం పట్టింది. దీంతో 9 గంటలకే మొదలగువలసిన ప్రక్రియ రెండు గంటలు ఆలస్యమైంది.

# ముత్యాలమ్మపాలెంను సందర్శించిన సీపీ లడ్డా



పరవాడ : పరవాడమండలము ముత్యాలమ్మ పాలెంలో గల పోలింగ్ కేంద్రాలును బుధ వారము పోలింగ్ కేంద్రాలును సిపి మహేష్ చంద్రలడ్డా పరిశీలించారు.

అనంతరము ఆయన విలేఖర్లుతో మాట్లడుతూ సిటీ పరిధిలో 466పోలీంగ్ కేంద్రా లుకు గానూ 177 సమస్యా త్మక కేంద్రాలుగా గుర్తించామని అన్నారు. ఈ పోలింగ్ కు 6450 పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీంగ్‌ను ప్రశాంతంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిపి అదామ్ నయాం అసీమ్, ఎసిపి గురు మూర్తి, పరవాడ సిఐపి పైడిపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్ లాల్



విజయనగరం : ఎన్నికల విధులను ఎప్పటికప్పుడు మోనిటరింగ్ సెల్ టీమ్ పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్ లాల్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో మోనటరింగ్ సెల్ టీమ్‌లతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులను ఏవిధంగా విభజించాలో చెప్పారు. మోనటరింగ్ టీమ్‌లో ముగ్గురు సభ్యులు ఉండాలని తెలియజేశారు. 9,10,11 తేదీల్లో నిర్వహించనున్న విధుల గురించి వారికి విశధీకరించారు. పోలింగ్ స్టేషన్‌లోని లోపాలను గుర్తించి, వాటి లోపాలను భర్తీ చేయాలని సూచించారు. 10వ తేదీన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ స్టాఫ్ ఎంతమంది హాజరయ్యారో తెలుసుకోవాలని, గైర్హాజరైతే సిబ్బంది వెంటనే భర్తీ చేయాలని దిశానిర్దేశం చేశారు. మైక్రో అబ్జర్వర్లు వెబ్ కాస్టింగ్, వీడియో గ్రాఫర్లు, నోడల్ అధికారులను సమన్వ యపర్చాలని, వారి విధులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. 400 కంటే తక్కువ ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందిని తగ్గించి, 400 కంటే ఎక్కువ ఉన్నపోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని పెంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మెటీరియల్ కౌంటర్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఎక్కువగా తీసుకొని వెళ్లాలన్నారు. ఎన్నికల సిబ్బందికి భోజన సౌకర్యాలు అందుతున్నాయో లేదో ఫుడ్ ఇన్ చార్జికి ఎప్పటికప్పుడు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. రూట్లు వారీగా ఎన్ని బస్సులు ఉన్నాయో తెలుసుకొని ఎన్నికల విధులకు త్వరగా బయలుదేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వెబ్ కాస్టింగ్ ట్రైల్ రన్ చేయిపించాలన్నారు. పోలింగ్ రోజు చేయాల్సిన విధులను తూచా తప్పకుండా పాటించాలని చెప్పారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకే బిఎల్‌ఓలకు ఫోన్ చేసి పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారో లేదో తెలుసుకోవాలని, ఉదయం 6 గంటలకు మాక్ పోల్ ప్రారంభించారో లేదో వివరాలు సేకరించాలన్నారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభ వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఇవిఎంలు పనిచేస్తున్నాయో లేదో వెంటనే పరిశీలించాలని చెప్పారు. గంట, గంటకు పోలింగ్ శాతం వివరాలను నియోజకవర్గాల వారీగా తెలుసుకొని మీడియా కేంద్రానికి తెలియజేయాలని సూచించారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసిన తరువాత 8గంటల లోపు స్ట్రాంగ్ రూమ్స్‌లకు ఇవిఎంలు తరలించాలన్నారు. అభ్యర్థుల సమక్షంలో సిసి కెమెరాలు, వీడియో గ్రాఫర్లుతో ఇవిఎంలను సీలింగ్ చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించామని వారంతా ఎప్పటికప్పుడు ఎన్నికల విధులను పర్యవేక్షించి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జె.సి2 జె.సీతా రామారావు, డిఆర్‌ఓ జె.వెంకటరావు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకొనేందుకే ఫ్లాగ్ మార్చ్

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్



విజయనగరం : జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించేందుకుగాను విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఫ్లాగ్ మార్చ్‌ను విజయనగరం పట్టణంలో మంగళవారం నిర్వహించింది. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఈ ఫ్లాగ్ మార్చ్‌లో స్వయంగా పాల్గొని విజయనగరం పట్టణం గంట స్థంభం నుండి కోట జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్ళి, ఓటింగ్‌లో స్వేచ్ఛగా ప్రజలంతా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలు, ఒత్తిడులకు లొంగకుండా ప్రజలంతా, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రజలకు భరోసా కల్పించేందుకు, ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకు, ఓటు హక్కు పట్ల ప్రజలలో అవగాహన కలిగించేందుకు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఎక్కడా, ఎటుంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 622 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, ఆయా ప్రాంతాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అక్కడ అదనపు పోలీసు బలగాలను నియమించడం, సమస్యలు సృష్టించే సుమారు 22 వేల మంది వ్యక్తులను పార్టీలకు అతీతంగా, జిల్లా వ్యాప్తంగా గుర్తించామని, మంచి ప్రవర్తన కోసం వారిని బైండోవర్ చేసామన్నారు. ఎవ్వరైనా ఎన్నికల సమయంలో బైండోవరు చేసినప్పటికీ సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, బైండోవరుచేసిన మొత్తాన్ని వారి నుండి వసూలు చేస్తామని, వారిపై రౌడీ షీటులు తెరుస్తామన్నారు. ఎన్నికలను సజావుగా, శాంతియుతంగా, స్వేచ్ఛగా జిల్లాలో నిర్వహించేందుకు ఇప్పటికే సెంట్రల్ పారా మిలటరీ దళాలు అయిన ఐటిబిపి, సిఆర్‌పిఎఫ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ ఆర్మ్‌డ్ ఫోర్సులతో పాటు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎపిఎస్పీ, స్పెషల్ పార్టీలు, ఆర్మ్‌డ్ రిజర్వు బలగాలు, సివిల్,హోంగార్డ్సు, ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, మిలటరీ, పారా మిలటరీ సిబ్బంది, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, భారత్ స్కౌట్స్, గైడ్సు సేవలను వినియోగి స్తున్నామన్నారు. బైండోవర్ చేసిన వ్యక్తులను ఎన్నికల నిబంధనలను పాటించాలని, తగాదాలను సృష్టించవద్దని కోరుతూ వారి మొబైల్స్‌కు సంక్షిప్త సందేశాలను కూడా పంపుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వ హించేందుకు ప్రతీ ఒక్కరూ పోలీసుశాఖకు, ఎన్నికల నిర్వహణాధికారులకు తమవంతు సహకారాన్ని అందించాల్సిందిగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు, విజయనగరం డిఎస్పీ డి.సూర్య శ్రావణ్ కుమార్, ఎస్బీ డిఎస్పీ సి.ఎం.నాయుడు, ఎ.ఆర్. డిఎస్పీ ఎల్.శేషాద్రి, ట్రైనీ డిఎస్పీ హర్షిత చంద్ర, సిఐలు ఎర్రంనాయుడు, డి.శ్రీహరిరాజు, ఎస్బీ సిఐలు జి.రామకృష్ణ, వై.వి.శేషు, ఆర్‌ఐలు శ్రీహరిరావు, గురునాధరావు, పలువురు ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, వివిధ విభాగాలకు చెందిన పోలీసు బలగాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఏకపక్ష నిర్ణయాలు అప్రజాస్వామికం

వద్దకు వెళ్లి ఈవీఎంలపై నమ్మకం లేదు.. పేపర్ బ్యాలెట్ విధానం అమలు చేయాలని ఫిర్యాదు చేశాం. కనీసం వీవీప్యాట్ స్లిప్పులను కనీసం 50 శాతం లెక్కించాలని కోరాం. చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లాం. వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలంటే ఆరు రోజులు పడుతుందని ఈసీ సుప్రీంకోర్టుకు అసత్యాలు నివేదించింది. గతంలో బ్యాలెట్ పత్రాలు లెక్కించేటప్పుడు కూడా ఎన్నికల ఫలితాలు కేవలం ఒక రోజులోనే విడుదలయ్యేవి. వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు ఆరు రోజులు ఎలా పడుతుంది? కేకే శర్మను బంగాల్‌కు ప్రత్యేక పరిశీలకుడిగా నియమిస్తే అక్కడి మమత సర్కార్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న అధికారిని పోలీసు పరిశీలకుడిగా నియమించడమేంటి?. కేకే శర్మను బదిలీ చేయాలి అని డిమాండ్ చేశారు.

ఈసీ ఇంటెలిజెన్స్ చీఫ్ వెంకటేశ్వరరావును బదిలీ చేసిందని, ఆయనకు ఎన్నికలకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ప్రధానికి భద్రత కల్పిస్తున్న ఐబీ అధికారులను ఎందుకు బదిలీ చేయలేదని ధ్వజమెత్తారు. కొంత మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేయడం వెనుక కుట్ర కోణం ఉందని ఆరోపించారు. కడప జిల్లాలో వివేకా హత్య జరిగాక ఆ కేసు విచారణ చేస్తున్న ఎస్పీని బదిలీ చేశారని అన్నారు. ముఖ్యమంత్రికి, ఎన్నికల వ్యవహారాలను చూసే సీఎస్‌ను కూడా ఇష్టప్రకారం బదిలీ చేశారని మండిపడ్డారు. ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే బదిలీలు జరగడం దారుణమని అన్నారు. ఐటీ దాడులతో నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఆళ్లగడ్డలో కరెన్సీ విసిరేశారని తెదేపా ఫిర్యాదు చేస్తే ఏం చర్యలు తీసుకున్నారు? విజయసాయిరెడ్డి, అనిల్ యాదవ్ వంటి వాళ్లు ఈసీకి ఫోన్లో చెప్పిన ఆడియో టేపులు ఉన్నాయి. పరిశీలించండి. అని సీఎం అన్నారు. ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విశ్రాంత అఖిల భారత సేవల అధికారులు 65 మంది రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారని సీఎం గుర్తు చేశారు. కేసీఆర్, జగన్ మాతోనే కలిసి ఉంటారని మోదీనే స్పష్టం చేశారని చంద్రబాబు అన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ తెదేపా అధినేత, సీఎం చంద్ర బాబు ఆరోపించారు. సచివా లయం ఆరో బ్లాక్‌లోని రాష్ట్ర ఎన్ని కల ప్రధానాధికారి కార్యాలయం వద్ద పార్టీ నేతలతో కలిసి ఆయన ధర్నాకు దిగారు. వైకాపా, భాజపా చేసిన ఫిర్యాదులపై అత్యంత వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, తెదేపా చేసిన ఫిర్యాదులపై కనీసం పట్టించుకోకపోవడం అన్యాయమంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈసీ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ద్వివేదిని కలిసి వినతిపత్రం అందించిన అనంతరం కార్యాలయం బయట చంద్రబాబు భైఠాయించి నిరసన తెలిపారు.

# ఓటరు చేతిలో నేతలరాతలు

సమస్యాత్మకంగా ఉండే పోలింగ్ కేంద్రాల వద్ద మరింత భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా అధికారులు పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఏపీలో 10లక్షల మంది యువత తొలి ఓటు

ఆంధ్రప్రదేశ్‌లో 46 వేల 120 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 2,118 మంది.. 25 లోక్‌సభ నియోజకవర్గాలకు 319 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 3 కోట్ల 93 లక్షల 45 వేల 717 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. విశాఖ జిల్లాలోని అరకు, పాడేరు నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, మిగిలిన నియోజకవర్గాల్లో యథావిధిగా ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరగనుంది. సుమారు 10 లక్షల మంది యువత తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అంతేకాకుండా 5 లక్షల 27 వేల మంది వరకూ దివ్యాంగులు ఓటర్లుగా నమోదయ్యారు. వీరి కోసం ఈసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 56,908 మంది సర్వీసు ఓటర్లు , 5,323 మంది ప్రవాసాంధ్రులు కూడా ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. తొలిసారిగా ఈ ఎన్నికల్లోనే వీవీ ప్యాట్లను వినియోగిస్తున్న ఈసీ.. తొలిసారి బ్యాలెట్ యూనిట్లపై అభ్యర్థుల ఫోటోలను కూడా ముద్రిస్తోంది.

తెలంగాణలో..


తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. నిజామాబాద్‌లో మాత్రం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 34,603 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, ఇతర సామగ్రితో ఎన్నికల సిబ్బంది తరలి వెళ్తున్నారు. సీఎం కేసీఆర్ రేపు చింతమడకలో తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తెలంగాణలో మొత్తం 2,96,97,279 మంది ఓటర్లు ఉండగా.. ఎన్నికల బరిలో 443 మంది అభ్యర్థులు నిలిచారు. నిజామాబాద్ నుంచి అత్యధికంగా 185 మంది.. అత్యల్పంగా మెదక్ నుంచి 10 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.రాష్ట్రంలో మొత్తం 34,603 పోలింగ్ కేంద్రాల్లో 5,749 సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఇక్కడ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే అప్రమత్తమయ్యేందుకు రాష్ట్రంలోని కీలక ప్రాంతాల్లో హెలికాప్టర్లను అందుబాటులో ఉంచుతున్నట్టు అధికారులు వెల్లడించారు.

# దోచుకునేందుకే వారికి అధికార దాహం

జునాగఢ్‌లో బుధవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రస్తావించారు. 'కాంగ్రెస్ కుంభకోణాలతో ముడిపడిన మరో స్కాండల్ ఆధారాలతో బయటకొచ్చింది. అది... తుగ్లక్ రోడ్ ఛునవి ఘోటలా స్కాండల్. సొంత నేతల (కాంగ్రెస్) ఫీడింగ్ కోసం పేద పిల్లల నుంచి ఆహారం లాక్కున్నారు. గర్భిణులకు ఉద్దేశించిన సొమ్మును లూటీ చేశారు' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ వ్యక్తుల నుంచి ఆ లూటీ సొమ్మును స్వాధీనం చేసుకున్నారని అన్నారు. ఆ పార్టీ (కాంగ్రెస్) మొదట కర్ణాటకను తమ ఏటీఎం చేసుకుంది. ఇప్పుడు మధ్యప్రదేశ్ కూడా కాంగ్రెస్ ఏటీఎం అయింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌కు కూడా అదే పరిస్థితి రావచ్చు. సొమ్ములు దోచుకునేందుకే కాంగ్రెస్ అధికారం కోరుకుంటూ ఉంటుంది' అని మోదీ అన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ ఓఎస్‌డీ ప్రవీణ్ కక్కర్ నివాసంపై ఐటీ దాడులను ఆయన ప్రస్తావిస్తూ, మధ్యప్రదేశ్ ఓ ట్రయిలర్ మాత్రమేనని అన్నారు.

# మట్టి పెళ్లలతో కూలిన బతుకులు

## *ఉపాధి పనుల్లో విషాదం..*
## *10 మంది మృతి*
## *సీఎం, మంత్రి శ్రీనివాస్ దిగ్భ్రాంతి..*
## *జేసీబీ సాయంతో శిధిలాల తొలగింపు*
## *నారాయణపేట జిల్లాలో ఘటన*



నారాయణపేట: నారాయణ పేట జిల్లా (ఉమ్మడి మహబూబ్‌నగర్)లో విషాదం చోటుచేసుకుంది. మరికల్ మండలం తీలేరులో 10 మంది ఉపాధి కూలీలు మృతిచెందారు. ఉపాధి హామీ పనుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. గుట్టలాంటి ప్రదేశంలో పనులు చేపడుతుండగా.. నీడ కోసం గుట్ట కిందకు వెళ్లగా ఒక్కసారిగా మట్టి దిబ్బలు కూలీల మీద పడడంతో 10 మంది మృత్యువాత పడ్డారు. మంగళవారం వర్షం కురవడంతో మట్టి నానడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అక్కడే ఉన్న కూలీలు వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. జేసీబీ సాయంతో వెంటనే మట్టిపెళ్లలు తొలగించారు. ఘటనతో పనికోసం వచ్చిన వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కళ్లముందే తమ వారిని కోల్పోయిన బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఘటనపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఘటనా స్థలికి చేరుకుని బాధితులను పరామర్శించారు.

సీఎం దిగ్భ్రాంతి..

నారాయణపేట ఉపాధి కూలీల మృతి ఘటనపై సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఈవీఎంలపై అనుమానాలు!

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న 21 రాజకీయపార్టీలకు సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఊరట లభించింది. ఒక్కో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కో వీవీప్యాట్ యంత్రాన్ని ఎంపిక చేసి లెక్కించే ప్రస్తుత విధానాన్ని కొనసాగిస్తే సరిపోతుందన్న ఎన్నికల సంఘం వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చి, అనుమానాల నివృత్తి కోసం దేశవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఐదు ఈవీఎంలలో పడిన ఓట్లను వాటికి అనుసంధానించిన ప్రింటర్ (వీవీప్యాట్)లలో వెలువడే రశీదులతో సరిపోల్చాలని గడిచిన సోమవారం సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో కనీసం ఏడు అసెంబ్లీ స్థానాలుంటాయి. ఈ లెక్కన ప్రతి ఎంపీ సెగ్మెంట్ పరిధిలో 35 ఈవీఎంలకు అనుసంధానించిన వీవీప్యాట్లను లెక్కిస్తారు. మొత్తంగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో వినియోగిస్తున్న 13లక్షల 50 వేల ఈవీఎంలకు గాను 4,125 వీవీప్యాట్లను లెక్కించాలని సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. రాజకీయపక్షాలు మాత్రం కనీసం యాభై శాతం ఈవీఎంలలో వీవీప్యాట్లను లెక్కించాలని కోరుతున్నాయి. అలా చేస్తే ఓట్ల లెక్కింపులో పనిభారం పెరిగిపోయి, ఫలితాల వెల్లడిలో విపరీత జాప్యం జరుగుతుందన్న ఎన్నికల కమిషన్ వాదనను సుప్రీం పరిగణనలోకి తీసుకున్నది. అయినా ఎన్నికల నిర్వహణలో విశ్వసనీయతను పాదుకొల్పేందుకు తీసుకున్న ఈ ఆచరణాత్మక నిర్ణయం సముచితం. ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరిగాయని, జరుగుతాయని ఎన్నికల కమిషన్ అనటమే కాదు, అలా ప్రజలూ భావించే స్థితి ఉండాలి. అలా లేనప్పుడు మొత్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లుతుంది. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అంకానికి నిర్దిష్ట విధి విధానాలను పొందుపర్చిన ఎన్నికల కమిషన్, వాటి అమలులో అడుగడుగునా జరుగుతున్న అతిక్రమణల పట్ల కఠినంగా వ్యవహరించాలి. అభ్యర్థుల నేర చరిత్ర, ఆస్తిపాస్తుల ప్రకటన మొదలు, ఎన్నికల వ్యయంలో నియంత్రణ విధించటం దాకా అనేక నిబంధనలన్నాయి. ఇవన్నీ సక్రమంగా పారదర్శకంగా అమలు జరిగినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. ఈ నేపథ్యంలోంచే ఎన్నికల్లో ఈవీఎంల వాడకంలో తలెత్తిన అనుమానాల నివృత్తికి ఎన్నికల కమిషన్ ప్రయత్నిస్తూనే ఉన్నది. అయితే ఈ అనుమానాలు ప్రజల్లో కన్నా రాజకీయపార్టీల్లోనే ఎక్కువ అన్నది గమనార్హం. ఎన్నికల విధానంలో బ్యాలెట్ విధానం పోయి ఈవీఎంలు వచ్చిన నాటి నుంచీ అనేక సందర్భాల్లో రాజకీయపక్షాలే అనుమానాలు వ్యక్తం చేశాయి. పార్టీలుగా తాము గెలిచినప్పుడు అంతా తమ పాలనా ప్రతిభతోనే విజయం లభించిందని చెప్పుకున్న పార్టీలు ఓడినప్పుడు మాత్రం ఆ నెపమంతా ఈవీఎంలపై నెట్టేయటం పరిపాటైపోయింది. ఆధునిక టెక్నాలజీ, కంప్యూటర్లకు తానే ఆద్యుడినని చెప్పుకునే చంద్రబాబు తమ పార్టీకి వ్యతిరేక ఫలితాలు వచ్చినప్పుడు ఈవీఎంలనే దోషిగా చూపే ప్రయత్నం చేశాడు. ఇలా 2004, 2009 ఎన్నికల్లో ఓడిపోయిన రెండుసార్లూ ఈవీఎం వల్లనే ఓడిపోయానని చెప్పుకొచ్చారు. 2014 ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల పనితీరుపై మాట్లాడలేదు. 2012లో పంజాబ్‌లో అకాలీదళ్ విజయం సాధిస్తే, కాంగ్రెస్ కూడా ఈ విధంగానే ఆరోపణలు చేసింది. ఈవీఎంల సోర్స్ కోడ్‌ను హ్యాకర్ల ద్వారా అకాలీదళ్ మార్చేయటం వల్లే ఓడిపోయామని కాంగ్రెస్ ఆరోపించింది. ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచినప్పుడు మాత్రం ఈవీఎంల విషయంలో మౌనం వహించింది. ఈ నేపథ్యంలోంచే అంతకుముందు ఎంపిక చేసిన కొన్ని కేంద్రాల్లో మాత్రమే వీవీప్యాట్లను వినియోగిస్తున్న ఎన్నికల సంఘం 2013 ఢిల్లీ ఎన్నికల్లో షీలాదీక్షిత్ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో వీవీప్యాట్లను ప్రవేశపెట్టింది. 2017 నుంచి వీటిని పూర్తిస్థాయిలో అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించటం ప్రారంభించారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా తొలిసారి మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో వీవీప్యాట్లను వినియోగిస్తున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ఎన్నికల ప్రక్రియల్లో పారదర్శకత నెలకొనేటట్లు చూడటం అత్యవసరం. అయితే పోలింగ్ బూత్‌లలో పడుతున్న ఓట్లు, వాటి లెక్కింపు విషయంలో జరుగుతున్న చర్చ, ఓటర్లు పోలింగ్ బూత్‌దాకా చేరుకునే క్రమంలో జరుగుతున్న తతంగాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అంకానికి నిర్దిష్ట విధి విధానాలను పొందుపర్చిన ఎన్నికల కమిషన్, వాటి అమలులో అడుగడుగునా జరుగుతున్న అతిక్రమణల పట్ల కఠినంగా వ్యవహరించాలి. అభ్యర్థుల నేర చరిత్ర, ఆస్తిపాస్తుల ప్రకటన మొదలు, ఎన్నికల వ్యయంలో నియంత్రణ విధించటం దాకా అనేక నిబంధనలన్నాయి. ఇవన్నీ సక్రమంగా పారదర్శకంగా అమలు జరిగినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది.

# దీపక్ చాహర్ సరికొత్త రికార్డు



చెన్నై : పంజాబ్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ ధోనీ చేతిలో చివాట్లు తిన్న చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ దీపక్ చాహర్ సరికొత్త రికార్డు సృష్టించాడు. చెన్నై వేదికగా కోల్‌కతా నైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దీపక్ చాహర్ మూడు కీలక వికెట్లు తీసి విజయాన్ని చెన్నై వైపునకు తిప్పాడు. మూడు వికెట్లు తీయడంతో పాటు చాహర్ ఏకంగా 20 డాట్ బాల్స్ వేసి రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు ఒక ఇన్నింగ్స్‌లో ఇన్ని డాట్ బాల్స్ మరే బౌలర్ వేయలేదు.

చాహల్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్ యుజువేంద్ర చాహల్, ఇమ్రాన్ తాహీర్ చేరో 18 డాట్ బాల్స్ వేశారు. ఈ మ్యాచ్‌లో చాహర్ క్రిస్(0), రాబిన్ ఉతప్ప(6), నితీశ్ రాణా(0)ను ఔట్ చేశాడు. దీంతో కోల్‌కతా 108 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తర్వాత ఛేదనకు దిగిన చెన్నై జట్టు 18వ ఓవర్‌లో ఏడు వికెట్లు చేతిలో ఉండగానే విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్ గురువారం రాత్రి జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ మైదానంలో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడునుంది.

# నయనతారకు నేనెందుకు క్షమాపణలు చెప్పాలి?


## నన్నెవరూ ఏమీ చేయలేరు : రాధా రవి



చెన్నై : ప్రముఖ తమిళ నటుడు రాధా రవి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కొన్ని రోజుల క్రితం లేడీ సూపర్‌స్టార్ నయనతారపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయం కాస్తా చిత్ర పరిశ్రమలో వివాదాస్పదంగా మారింది. దీనిపై గతంలో రాధారవి స్పందిస్తూ.. నా మాటలు ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించండి అన్నారు. అయితే ఇప్పుడు నయనతారకు ఎందుకు క్షమాపణ చెప్పాలి? అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

ఎనక్కు ఇన్నొరు ముగమ్ ఇరుకు అనే లఘు చిత్రానికి సంబంధించిన కార్యక్రమానికి రాధా రవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను తప్పుగా మాట్లాడి ఉంటే నా మాటలను వెనక్కి తీసుకుంటానని గతంలో చెప్పాను. కానీ నేనెప్పుడూ ఎవ్వరికీ క్షమాపణలు చెప్పలేదు. అది నా రక్తంలోనే లేదు. అసలు నయనతారకు నేనెందుకు క్షమాపణలు చెప్పాలి? క్షమించరాని నేరం చేశానా?ఈ రోజు నేను మాట్లాడుతుంటే ప్రేక్షకులు చప్పట్లు కొడుతున్నారు. ఆ రోజు నయనతార గురించి మాట్లాడినప్పుడు కూడా ఇదే విధంగా చప్పట్లు కొట్టి అభినందించారు. నేను నిజం మాట్లాడితే ప్రజలు నాకే మద్దతు పలుకుతారు. అయినా నేనెందుకు భయపడాలి? నేనిక సినిమాల్లో నటించనని చాలా మంది బెదిరిస్తున్నారు. నన్నెవ్వరూ ఆపలేరు. సినిమాలు లేకపోతే నాటకాల్లో నటిస్తాను. అప్పుడేం చేస్తారు? అసలు ఇదో పెద్ద సమస్య అని నాకు అనిపించడంలేదు. ఇలాంటివన్నీ తాత్కాలికమే. నా మాటల్లో నిజం ఉంటే ఒప్పుకోండి. లేకపోతే వదిలేయండి అని మండిపడ్డారు రాధా రవి.

# మా ఉద్దేశం అది కాదు : సునీల్ అరోడా



దిల్లీ: ఆదాయపు పన్ను శాఖ తనిఖీల్లో జోక్యం చేసుకోవడం ఎన్నికల సంఘం(ఈసీ) ఉద్దేశం కాదని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ సునీల్ అరోడా స్పష్టం చేశారు. సోదాలపై మీడియా, ప్రతిపక్షాల నుంచి వస్తున్న ఆరోపణల నేపథ్యంలోనే రెవెన్యూ విభాగం, కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి(సీబీడీటీ)కి లేఖలు రాసినట్లు ఆయన వివరించారు. తనిఖీలు నిష్పక్షపాతంగా జరగాలన్న ఉద్దేశంతోనే ఈసీ వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు. కొన్ని మౌలిక విషయాల్ని పదే పదే చెప్పాల్సి వస్తుంది. అందులో భాగంగానే ప్రచారంలో సైనిక దళాల ప్రస్తావన, ఐటీ సోదాల విషయంలో మేం పలుసార్లు సూచనలు చేయాల్సి వచ్చింది. మీడియాలో వస్తున్న కథనాల్ని చూసి.. సోదాలు నిష్పక్షపాతంగా జరగాలని మేం ఆదేశించాం అని ఓ ఆంగ్ల మీడియాతో సునీల్ అరోడా అన్నారు.

ఎన్నికల వేళ అక్రమ నగదుకు సంబంధించిన సమాచారాన్ని ఈసీకి కచ్చితంగా చేరవేయాల్సిన అవసరం ఉందని సునీల్ అరోడా గుర్తుచేశారు. అలాగే సీబీడీటీ ఛైర్మన్, రెవెన్యూ విభాగం కార్యదర్శికి నిన్న జరిగిన సమావేశంలో సమన్లు జారీ చేశారని వస్తున్న వార్తల్ని ఆయన ఖండించారు. వారు ఉన్నతాధికారులనీ.. వారికి సమన్లు జారీ చేసే అధికారం తమకు లేదని తెలిపారు. కేవలం సోదాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో చర్చల నిమిత్తమే వారితో సమావేశమయ్యామని వివరించారు. ఎన్నికల వేళ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఐటీ సోదాలు కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసమే కేంద్ర సంస్థలను భాజపా వాడుకుంటోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# విమానం నుంచి రూ.77 కోట్లు చోరీ..!

టిరాన: విమానం నుంచి రూ. 77 కోట్లు విలువైన 10 మిలియన్ యూరోలను దోపిడీ చేసిన ఘటన అల్బేనియా రాజధాని టిరానలో చోటు చేసుకొంది. ఒక ఆస్ట్రియా విమానం టిరాన ఎయిర్‌పోర్టుకు చేరుకొంది. దీనిలోకి ప్రయాణికులు ఎక్కగానే టేకాఫ్‌కు సిద్ధమైంది. ఈ క్రమంలో అగ్నిమాపక దళం వ్యాన్ సాయంతో నలుగురు దుండగులు చొరబడ్డారు. వీరు నేరుగా రన్‌వే వద్ద ఉన్న విమానం సమీపంలోకి వెళ్లి పైలట్లను తుపాకులతో బెదిరించారు. అనంతరం వారిని నేలపై పడుకోబెట్టి అక్కడ ఉన్న డబ్బుతో ఉడాయించారు. ఈ క్రమంలో పోలీసులు ఆ దొంగలపైకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక దొంగ మృతి చెందాడు. అతని వద్ద నుంచి ఏకే47, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొన్నారు. ఈ దొంగతనంలో 2-10 మిలియన్ యూరోలు పోయి ఉంటాయని భావిస్తున్నారు.

దోపిడీకి ఉపయోగించిన కారు దహనం..

ఈ దొంగలను పట్టుకోవడానికి పోలీసులు హెలికాప్టర్లను రంగంలోకి దింపారు.

## కవి సమయం

### సత్వ గుణం

త్రిగుణాల కలయికే ఈ ప్రపంచం
రజో, తమ గుణములు వివేకాన్ని హరించి
అసురీ లక్షణములను వృద్ధి చేయును
సత్వ గుణం గల్గిన మానవుడు దేవునికి ప్రీతికరం
ఉత్తముల సాంగత్యం, సద్గ్రంథ పఠనం,
భగవత్ ధ్యానం, నామ సంకీర్తన, పూజ, జపం
ఇత్యాది మార్గములెన్నో శాస్త్రములో మనకు లభ్యం
తీవ్రమైన తపనతో, సాధనతో
రజ, తమో గుణములను తగ్గించుకుంటూ
భగవత్స్వరూపమైన సత్వ గుణమును
పెంపొందించుకుంటూ సన్మార్గ వర్తనుడై
చరించడం ఎంతో శ్రేయస్కరం

కవిత రచన :
సి.ప్రతాప్

# పంచాంగం

| మాసం : చైత్ర , తిథి : షష్ఠి ప.12.26; మృగశిర ఉ.8.34; సా.వ.4.38ల 6.10. | గురువారం 11-04-2019 |
|---|---|

**మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖు లతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

**మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

**కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవ ములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.


**ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

**కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చుకుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

**మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.


# సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుంటాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియ జేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథా లుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి. సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యలను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## ఎన్నికలకు సర్వం సిద్ధం



మధురవాడ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శతశాతం పోలింగ్ ఐయ్యవిధంగా ఎలక్షన్ కమిషన్ తగు ఏర్పాట్లు చేస్తుంది మహా విశాఖ మధురవాడ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి 95, 731 ఓటర్లకు గాను 85 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది, ఎన్నికలను ప్రశ్నతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేపట్టామని నార్త్ ఏసీపీ ప్రసన్న కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి పలు పోలింగ్ కేంద్రాలవద్ద ఏర్పాటులను పరిశీలించారు, సుమారు 189 మంది సిబ్బంది తో పాటు సీఆర్పీఎఫ్ జవాన్లతో పహారా కాస్తున్నామన్నారు , ఇప్పటికే ఈవీఎం లను సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నారు ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటిని అందుబాటులో ఉంచారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలకు పాల్పడకుండా చర్యలు



అనంతగిరి : అనంతగిరి మండలంలోని గురువారం జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని వెంకన్న అన్నారు. మండలం లోని బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 45 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని 12 కేంద్రాలు సమస్యాత్మకంగా కేంద్రాలుగా గుర్తించినట్లుగా తెలిపారు అలాగే సమస్యాత్మక కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని అలాగే ఇప్పటికీ ఎనభై ఎనిమిది మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు వారు కేంద్రాల వద్ద గొడవలు గాని అల్లర్లు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటూ వారి ఆస్తులు జప్తు చేస్తామని ఆయన తెలిపారు కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత నడుమ పోలింగ్ నిహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## మూడో రాండ్‌మైజేషన్ ప్రక్రియ పూర్తి
### కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్

విజయనగరం : పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ల మూడవ రాండ్‌మైజేషన్ ప్రక్రియ విజయవంతమయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌డా.ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జాతీయ సమాచార కేంద్రంలో విజయనగరం జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్లు మూడో రాండ్‌మైజేషన్ ప్రక్రియను విజయనగరం పార్లమెంటరీ జనరల్ అబ్జర్వర్ అరవింద్‌కుమార్ వర్మ, నెల్లిమర్ల, గజపతినగరం, విజయనగరం నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ పి.టి.సాధు, సాలూరు, కురుపాం, పార్వతీపురం, పాలకొండ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ రాజేష్‌కుమార్ జైన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ నిర్వహించారు. ఫవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మూడో రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెసి2 జె.సీతారామారావు పాల్గొన్నారు.

## వుడా మినీ స్టేడియంలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీసు సిబ్బంది



భీమునిపట్నం : స్థానిక వుడా మినీ స్టేడియంలో క్రైమ్ ఏడీసీపీ సురేష్‌బాబు విలే కర్లతో మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గానికి గానూ 5గురు సిఐలు, 21 మంది ఎస్‌ఐలు, 200 మంది రిటైర్డ్ సిబ్బంది, 50 మంది పారా మిలిటరీ, 30 మంది మొబైల్ పార్టీస్, 5గురు ట్రైక్ సిబ్బంది, ముగ్గురు స్పెషల్ ట్రైక్ సిబ్బంది 527 మంది పోలీస్‌లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని గురువారం జరగబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఏడీసీపీ సురేష్ బాబు చెప్పారు. పైన పేర్కొన్న సిబ్బందిని పర్యవేక్షిం చడానికి ఏసీపీలు ధనుంజయ్, ప్రశాంత్ కుమార్ విధులలో ఉంటారని తెలియజేశారు.

## పెద్దాపురం పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధం

పెద్దాపురం : ఎన్నికల చివరి ఘట్టమైన 39-పెద్దాపురం పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసిందని రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్.ఎస్.వి.బి వసంతరాయుడు తెలిపారు. బుధవారం స్థానిక మహారాణి కళాశాల ఆవరణలో పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ ప్రక్రియకు 1392 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. వీరిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సుల లోను, చిన్న వ్యానులలోను ఉదయం 10 గంటలకే పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని చెప్పారు. పోలింగ్ సామగ్రి, ఈవిఎంలను,వివిప్యాట్ లను, సహాయకులను, రూట్ అధికారు లతో తరలించామని చెప్పారు. నియోజకవర్గంలో 211 పోలింగ్ కేంద్రాలు, మొత్తం నియోజకవర్గంలో 2,01,863 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,00,111 మంది పురుషులు, 1,01,736 మంది మహిళలు, 16 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ 11 తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేశామని,ఓటరు తప్ప ఇతరులెవ్వరూ అనుమతించరని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ నిరంతర పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో 78 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు.

పోలింగ్ ప్రక్రియలో 14 మంది సెక్టార్ అధికారులు,20 మందిమైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రం వద్ద అన్ని మౌళిక సదుపాయాలు కల్పించామని, దివ్యంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో 76 మంది కేంద్ర బలగాలను, 160 మంది పోలీసు, 130 మంది ఎస్ ఎస్ ఎస్ విద్యార్థులను నియమించామని,డిఎస్ పి,సిఐ,ఎస్సై ల పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని సీఐ యువకుమార్ తెలిపారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం : కలెక్టర్ జవహర్‌లాల్



విజయనగరం : ఎన్నికలకు సర్వం సిద్ధమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌డా.ఎం. హరి జవహర్‌లాల్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మోనటరింగ్ అధికారులతో మాట్లాడారు. మాక్ పోలీస్ 5.30 గంటకే ప్రారంభించాలని తెలిపారు.

మెడికల్ కిట్‌లను పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఫారం 15 నివేదికలు ఆర్.ఓల దగ్గర తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఆర్టీసి బస్సులు ఎన్నికల సామగ్రితో బయలు చేరాయన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వీల్‌చైర్లు సిద్ధం చేశామన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, షామియాన, ఫర్నిచర్ ఏర్పాట్లపై మోనటరింగ్ సెల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూం నుంచి వివిధ ప్రణాళికలు సిద్ధంచేసి ఎన్నికల ప్రశాంతతకు సర్వం సిద్ధం చేశామన్నారు.

## ఓటర్లకు ఎల్‌ఈడి టీవీలతో ఎర
### సాలికమల్లవరం గ్రామంలో రామాలయంలో ఎల్‌ఇడి టీవీలు, డిష్ ఏర్పాటు చేస్తుండగా అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు



సాలికమల్లవరం గ్రామంలో రామాలయం వద్ద ఎల్‌ఇడి టీవీతో వైసిపి కార్యకర్తలను అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు

గొలుగొండ : సాలికమల్లవరం గ్రామంలో బుధవారం రామాలయంలో ఎల్‌ఈడి టీవీలు, డిష్ ఏర్పాటు చేస్తుండగా టిడిపి కార్యకర్తలు అడ్డగించడంతో టిడిసి, వైసిపి కార్యకర్తలకు వివాదం చోటుచేసుకుంది. మండలంలో సాలికమల్లవరం, వెంకటాపురం, పొగచెట్లపాలెం గ్రామాలతో పాటు మారుమూల గిరిజన గ్రామాలకు నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ ఆయా గ్రామాల్లో వైసిపి నాయకులు ఎల్‌ఈడి టివిలు అందించారు. దీంతో ఆయా టీవీలను గిరిజన గ్రామాల్లో గల రామాలయంలో ఏర్పాటుకు వైసిపి గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు అమర్చేందుకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి వర్గీయులు అడ్డగించడంతో ఇరువర్గాలకు వివాదం చోటు చేసుకుంది. దీంతో ఎల్‌ఇడి టీవీలు అమర్చకుండా వైసిపి కార్యకర్తలు జారుకున్నారు. గిరిజన ఓటర్లకు ఈ విధంగా ప్రలోభాలకు గురి చేస్తున్నారని టిడిపి వర్గీయులు ఆరోపిస్తున్నారు. అలాగే రామాలయాల్లో టివిలు అమర్చడంపై ఫోన్‌లో పోలీసులకు, మండల ఎన్నికల అధికారికి సమాచారం అందించినట్లు టిడిపి వర్గీయులు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, ఎంపిడిఒ రవికుమార్‌ను సంప్రదించగా రామాలయాల్లో ఎల్‌ఇడి టీవీలు అమర్చడంపై తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ఇటువంటి ప్రలోభాలపై మొబైల్ టీమ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీము గ్రామాల్లో తిరుగుతుందన్నారు. ఓటర్లకు నగదు, మద్యం ప్రలోభాలకు గురి చేసినట్లు గ్రామాల్లో సమాచారం ఉంటే తక్షణం సమాచారం అందించాలన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద బందోబస్తు పెంచాలి



రిటర్నింగ్ అధికారికి వినతిపత్రంఅందజేస్తున్న వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమా శంకర గణేష్

నర్సీపట్నం : సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నర్సీపట్నం వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో, ఆర్.గోవిందరావుకు, ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల వద్ద బందోబస్తు పెంచి ఓటర్లకు రక్షణ కల్పించాలన్నారు. ముఖ్యంగా బాలికల ఉన్నత పాఠశాల తదితర ప్రాంత పోలింగ్‌స్టేషన్లలో తగినంత బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పార్టీలు ఎన్నికల ప్రచారం



యానాం : పుదుచ్చేరి పార్లమెంటు ఎన్నికలలో ఆయా పార్టీల అభ్యర్థులు విజయాన్ని కోరుతూ యానాం నియోజకవర్గంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి వి.వైద్యలింగంకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు తోటవారి వీధి, వంతెన వీధి, టీచర్స్ కాలనీలో మాజీ కౌన్సి లర్ ఆంజేయులు, రామ చంద్రరావులు ప్రచారం నిర్వ హించారు. విష్ణలయం వీధి, కామిశెట్టి వారి వీధి, దోని వీధులలో కాపగంటి ముకుందకుమార్, మొండి సత్యనారాయణ, భీమ్‌నగర్, యుసిని నగర్‌లలో ఎల్.వెంకన్నబాబు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, సావిత్రినగర్, కృష్ణ కాలనీలలో శ్రీను, కర్రిస్వామి, చింతా రామమూర్తి, దరియాలతిప్ప సీతారామనగర్‌లో గిడ్ల చంద్రరావు, మల్లాడి సత్తిబాబు, ములపర్తి అప్పారావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

పుదుచ్చేరి ఎన్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డా.కె.నారాయణా సామికి మద్దతుగా జిక్రయనగర్, అస్సాం గార్డెన్స్, సిద్ధార్థనగర్‌లలో మల్లాడి శ్యాముల్, తిరికోటి నాగేశ్వరరావు, మొల్లం సత్యనారాయణ, సబ్బతి శ్రీనివాస్, శ్రీమంతుల శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 13న మహారాష్ట్రలో జరగబోయే రెండవ అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు బంగార్రాజు ఎంపిక

అనంతగిరి : అరకులోయ నియోజకవర్గంలో, అరకులోయలో ఈనెల 13వ మహారాష్ట్రలో జరగబోయే రెండవ టైక్వాండో అంతర్జాతీయ పోటీలకు మండలంలోని ఓ గ్రామానికి చెందిన కె.బంగార్రాజు ఎంపికయినట్లుగా టైక్వాండో ఇన్చార్జి ఎం.ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు.

అందులో ఏ ప్రాంతంలో మార్షల్ ఆర్ట్స్ కోచ్‌గా సుపరిచితులైన బంగార్రాజు కొరియా ఆధ్వర్యంలో జరగబోతున్న పోటీలకు పాల్గొంటున్నారని తెలిపారు.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**

**E.P.191/2018 in A.A.49/2012**

Between :
M/s. Shriram City Union Finance Limited,
MRP Branch, Visakhapatnam …D.Hr
And
M. Bindu and others …J.Drs

**NOTICE UNDER ORDER 21 RULE 22 OF CPC**

To,
**J.Dr No.4:** Sri. Kota Venkata Visweswara Sarma,
D.No.50-92-1, Opp: Sundara Chaitanya Asram,
Shanthipuram, Visakhapatnam.

Take notice that the above named D.Hr company has instituted the above E.P against you for a sum of Rs.8,42,275/- with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above E.P on **26-04-2019 at 10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

**KRUPAVARAM PEDAPATI, Advocate**
D.No.9-37-13/2, Mig-40, Flat No.5, Sai Avenue,
Pithapuram Colony, Visakhapatnam-3,Cell : 7702218999

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.90/2019**

Between :
State Bank of India, RACPC-1
Visakhapatnam, Rep. by its Manager …..Plaintiff
And
Smt Pediredla Anantha and another …..Defendants

**NOTICE**

To,
**DEFENDANTS :**
**D-1:** Smt. Pediredla Anantha,
W/o. Nageswara Rao, R/at. Flat No.11, 5th Floor,
D.No.50-17-33, Sri Srinivasa Delight, Rajendra Nagar,
Visakhapatnam-530016.
**D-2:** Sri. Pediredla Nageswara Rao, S/o. Veerabhadra Rao,
R/at. Flat No.11, 5th Floor, D.No.50-17-33, Sri Srinivasa
Delight, Rajendra Nagar, Visakhapatnam-530016.

Please take notice that the above plaintiff has filed the suit against you for recovery of an amount of **Rs.6,09,917/-** together with subsequent interest and other reliefs. The above suit stands posted to **24-04-2019** for your appearance either in person or through a Pleader on the above said date i.e., **24-04-2019** in the said Court at **10:30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

(By Order of the Hon'ble Court)
**V. VISWANADHAM**
Advocate
Visakhapatnam, Cell : 9989032163

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGEAT VISAKHAPATNAM**
**O.S.171/2018**

Between:
Sri. Kotha Ramalingam ... Plaintiff
And
Sri. N.S. Ramaiah ...Defendant

**SUMMONS**

To,
**DEFENDANT :**
Sri. N.S. Ramaiah, S/o. Narasimha Murthy,
Proprietor : N.S.R. Enterprises,
Flat No. 504, R.K. Towers,
Backside BSNL Office, Krishna Gardens,
Visakhapatnam.

Please take notice that the above numbered suit is filed by the plaintiff against the defendant for recovery of an amount of Rs.4,07,600/- with subsequent interest, costs and other reliefs. The above case is stands posted to **23-04-2019 at 10:30A.M** for your appearance either in person or through an Advocate before the Hon'ble Court or else the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court))

**KURMA APPALA RAJU,** Advocate
Hemalatha Towers, Opp: District Court Buildings,
Prakasaraopeta, Visakhapatnam. Cell :9848304200.

# తెలుగుదేశం పక్షాన్నే ప్రజలు : ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు

## ఎంపీ, 7 స్థానాలు టీడీపీవే : ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్



యలమంచిలి: 11న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పక్షాన్నే ఉండడంతో ఎంపీతో పాటు ఏడుగురు ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ వారే విజయం సాదిస్తారని ఎమ్మెల్సీ పప్పల చలపతి రావు అన్నారు. పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎమ్మెల్సీ చలపతిరావులు విలేఖర్లతో మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు ఇస్తు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజల అవసరాలు తెలుసుకొని కొత్తపథకాలు రూపొందిస్తూ ప్రజలకు చేరువయ్యారని అందుకే ఈ ఎన్నికలలో మళ్లి చంద్రబాబునే ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. యలమంచిలి అసెంబ్లీ అభ్యర్థి విషయానికి వస్తే టీడీపీ అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు 10 నుండి 15 వేలు మెజార్టీతో విజయం సాదిస్తారని, మునగపాక, అచ్చుతాపురం, రాంబిల్లి యలమంచిలి మండ లాల్లోను తెలుగుదేశం పార్టీ మెజార్టీ వస్తుందని మునగపాకలో జనసేన పార్టీ రెండవ స్థానంలో రాగా వైఎస్‌ఆర్ సీపీ మూడవ స్థానంలో ఉంటుందని మిగత మండలాల్లో వైసీపీ రెండవ స్థానం జనసేన మూడవ స్థానంలోకి ఉంటుందని చలపతిరావు అంచనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ముందు ఏడు నియోజకవర్గాలలో ఒక మూడు నియోజకవర్గాలు టీడీపీకి కష్టతరంగా కనిపించినా ఇప్పుడు ఆ నియోజకవర్గాలలో సీనియర్ నాయకులు చేరికలతో మార్పువచ్చిందని ఏడు ఎమ్మెల్యేలు టీడీపీ వారే విజయం సాధించి ఎంపీ స్థానాన్ని అధిక మెజర్టీతో గెలుచుకుంటామని ఆనంద్‌కుమార్ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఆడారి శ్రీధర్, ఆడారి వెంకట్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యలమంచిలిలో త్రీముఖ పోటీ

- అంచానాకి దొరకని ఓటర్లు
- ఎవరు గెలిచినా మూడు అంకెల మెజార్టీయే
- మార్పుకావాలంటున్న ఓటరు తీయలాలతో బుజగించడానికి సిద్దంగా ఉన్న అభ్యర్థులు



యలమంచిలి : తెలుగుదేశం పార్టీకి కంచు కొటగా ఉన్న యలమంచిలి నియోజకవర్గం నేడు పనిచేస్తున్న నాయకులను గుర్తించక పోవడంతో చేయ జారీ పార్టీలు మారి టీడీపీకి పక్కలో బల్లెంలా పరిస్థితి తయ్యాందని చెప్పవచ్చు తెలుగుదేశం పార్టీకి ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్‌ఆర్ సీపీ అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజు, జనసేన పార్టీ అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్‌లు మున్నటివరకు తెలుగుదేశం పార్టీలో ఉంటూనే అదరణ కరువై వేరే పార్టీ తీర్ధం పుచుకొని వారి పలుకుబడిలను ఉపయోగించుకొని పార్టీ టికెట్‌లను తెచుకొని పోటీ రంగంలోకి దిగారు. ఇందిలో జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ గత దశాద్ధ కాలంనుండి తెలుగుదేశం పార్టీలో ఉంటు వైఎస్, రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉనపుడు కష్టకాలంలో ఉన్న టీడీపీకి ఉపురి పోసి వ్యక్తిగా విజయ్‌కుమార్‌కు గుర్తింపు ఉండంతో ఈ పార్టీలో ఉన్న విజయ్‌కుమార్ వెంట పయనించడంతో టీడీపీకి కొంత లాస్ కనిపించిన, వైఎస్‌ఆర్ సీపీలో కన్నబాబు చెరి టికెట్ దక్కించుకొవడంతో మీంగుడు పడని వైసీపీ పార్టీ సీనయర్ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, బొడ్డెడ ప్రసాదరావులు ఆ పార్టీలో ఇమడలేక తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో దుత్త భర్తి అయిపోయింది అనుకున్న టీడీపీ నాయకులకు ఇంకా పార్టీ కెడర్ కాకుండా సబ్దతగా ఉండిపోయిన ఓటర్లు మార్పు కొరుతున్నట్లు అనోట ఇనోట వినడంతో ఓటు నోటు కుమారించయన తన వారిని చెకుకోవాలని మూడు పార్టీల అభ్యర్థిలు పోటా పోటీగా పావులు కదుపుతూ వ్యూహరచనలు చేస్తున్నారు. ఈ పగలు ఈ రెయిలో ఓటర్లు నాడి మార్చాలని ఎవరి ప్రయత్నంలో వారున్నారు.

# 29 నుంచి అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు

నల్గొండ : డా.బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో స్పెల్-1 డిగ్రీ పాత బ్యాచ్ విద్యార్థులు, యూజీ త ృతీయ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 29 నుంచి మే 4 వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మే 6 నుంచి 11 వరకు, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మే 13 నుంచి 16 వరకు పరీక్షలు ఉంటాయని ఆ విశ్వవిద్యాలయ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ధర్మానాయక్ తెలిపారు. సీబీసీఎస్ మూడో సంవత్సరం విద్యార్థులు పరీక్ష ఫీజును మే 18లోగా చెల్లించాలన్నారు. పరీక్షలు మే 20 నుంచి 26 వరకు జరుగుతాయని తెలిపారు.

ఎలాంటి విద్యార్హత లేకుండా అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీలో చేరేందుకు నిర్వహించే అర్హత పరీక్ష ఫీజు చెల్లింపు గడువును ఈనెల 18 వరకు పొడిగించినట్లు ఆ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ధర్మానాయక్ తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు.

# ఓటరు నమోదుపై తప్పుడు ప్రచారంతో ఉద్రిక్తత



జోనల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న దృశ్యం

గాజువాక : ఓటు హక్కు లేనివారు ఎవరైనా ఉంటే నమోదు చేసుకోవచ్చంటూ సామాజిక మాధ్యమాలలో సందేశం హల్చల్ చేయటంతో గాజువాక జోనల్ కార్యాలయం వద్ద బుధవారం గందరగోళం రేగింది. అసత్యప్రచారం భారీగా జరగడంతో అధిక సంఖ్యలో ప్రజలు జోనల్ కార్యాలయం వద్ద క్యూకట్టగా అక్కడ ఎటువంటి ఓటరు నమోదు ప్రక్రియ లేకపోవటంతో ఒకింత ఉద్రిక్తత రేగింది. కార్యాలయ అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవటంతో ప్రజలంతా అందోలన చేయటంతో రంగంలోకి దిగిన పోలీసులు జరిగిన ప్రచారం నిజంకాదని ఎటువంటి ఓటరు నమోదు ప్రక్రియ జరగటం లేదని స్పష్టం చేసి అక్కడనుంచి అందరినీ పంపించి వేయటంతో పరిస్తితి సద్దుమణిగింది. ప్రజలు సామాజిక మాధ్య మాలలో వచ్చిన సందే శాలను పూర్తిస్థాయిలో విచారించకుండా నమ్మవద్దని పోలీసులు మరోమారు విజ్ఞప్తి చేశారు.

# 16 నుంచి ఆర్‌యూకు వేసవి సెలవులు

## తరగతులు జూన్ 3న పునఃప్రారంభం

కర్నూలు : రాయలసీమ విశ్వవిద్యాలయానికి ముందస్తుగా వేసవి సెలవులు ప్రకటించారు. వార్షిక పరీక్షలు ప్రారంభం కాక ముందే సెలవులు ఇవ్వడం వర్సిటీకి ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నంద్యాల పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎం, వీవీ ప్యాట్లు భద్రపరచడానికి ఆర్‌యూను ఎంపికచేశారు. వర్సిటీ ఆవరణలోని భవనాలు భద్రత సిబ్బంది, సాంకేతిక యంత్రాలు, ఈవీఎం భద్రపరచడానికి వినియోగించనున్నారు. ఈ నేపథ్యంలో వర్సిటీ అధికారులు ఈనెల 16వ తేదీ నుంచి విద్యార్థులకు వేసవి సెలవులుగా ప్రకటిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌వర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

మళ్లీ జూన్ 3వ తేదీ కళాశాల పునఃప్రారంభం అవుతుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. పోస్టు గ్రాడ్యుయేట్(పీజీ) విద్యార్థులకు ఈనెల 16వతేదీ నుంచి జరగాల్సిన సెమిస్టర్ పరీక్షలు సైతం వాయిదా వేశారు. రాయలసీమ విశ్వవిద్యాలయం అనుబంధ పీజీ కళాశాలలకు మొత్తంగా ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఈ ఏడాది జరగాల్సిన వార్షిక పరీక్షలు జూన్ 4వ తేదీ నుంచి ప్రారంభించడానికి పరీక్షల విభాగం సిద్ధమవుతోంది.

# పోలింగ్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 144 నిషేధ ఆజ్ఞలు

కాకినాడ : జిల్లాలో గురువారంనాడు పోలింగ్ జరిగే 4581 పోలింగ్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 144 సి.ఆర్.పి.సి క్రింద ని షేధ ఆజ్ఞలు విధిస్తూ జిల్లా కలక్టర్ మరియు మేజిస్ట్రేట్ కార్తికేయమిశ్రా ఉత్తర్వులు జారీ చేసారు. 11వ తేదీ గురువారం ఏజెన్సీ ప్రాంతంలో ఉదయం 7గంటల నుండి 4గంటల వరకు, మిగిలిన ప్రాంతంలో ఉదయం 7గంటల నుండి 6గంటల వరకు పోలింగ్ జరుగనున్న దృష్ట్యా పోలింగ్ స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షణకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలక్టర్ పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు ప్రకారం 11వ తేదీ గురువారం ఉదయం 7గంటల నుండి పోలింగ్ పూర్తి అయ్యంత వరకు ఈ ని షేధ ఆజ్ఞలు అమల్లో వున్నాయని, పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు ఏర్పాటు చేయడానికి వీలులేదని, అదే విధంగా నలుగురు అంతకు మించి ప్రజలు గుమికూడి ఉండరాదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు




రాజంపేట : మనం చేసే పరిశోధనలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అనంతపురం జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాసకుమార్ పేర్కొన్నారు. స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో స్ప్రింజర్, అనంతపురం ఐఈఈఈ సబ్‌సెక్షన్ సహకారంతో మంగళవారం కాగ్నిటివ్ ఇన్ఫర్మ్యాటిక్స్ అండ్ సాఫ్ట్ కంప్యూటింగ్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధకులు తాము ఎంచుకున్న విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాలపై ద ృష్టిపెట్టి పరిశోధనలు చేసినప్పుడే ప్రభుత్వరంగ సంస్థల నుంచి సహకారం అందుతుందన్నారు. టర్కీ దేశంలోని గాజీ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ రమజాన్‌బయందీర్ మాట్లాడుతూ ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ సదస్సుల వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని తెలిపారు. ఎంతోమంది పరిశోధకులు తమ అభిప్రాయాలను పంచుకోవడానికి, కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఈ సదస్సులు ఎంతో దోహదపడుతాయని చెప్పారు. మలేషియా మల్టీమీడియా యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ చిన్ కవాన్ హెూ మాట్లాడుతూ.. పరిశోధకులు ఎంచుకున్న అంశాలపై లోతుగా అధ్యయనం చేయాలని, అప్పుడే మెరుగైన సమాచారం లభిస్తుందన్నారు. మద్రాస్ అన్నా యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ పి.సోమసుందరం, ఏఐటీఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఈఈఈ హెచ్‌వోడీ డాక్టర్ పద్మలలిత పరిశోధకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సదస్సుకు 250 పరిశోధన పత్రాలు రాగా అందులో 90 పత్రాలను పోటీకి ఎంపిక చేశారు. డాక్టర్ ప్రదీప్‌కుమార్ మల్లిక్, డాక్టర్ పి.బి.చెన్నయ్య, ఓ.హేమకేశవు సదస్సు కన్వీనర్లుగా వ్యవహరించారు.

### పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ టీమ్లు వెబ్ కాస్టింగ్ ద్వారా

# పోలింగ్ టీమ్ల రవాణాను పరిశీలించిన

## - కలక్టర్ కార్తికేయ మిశ్రా



కాకినాడ : జిల్లాలోని 19 నియోజకవర్గాలలో గురువారంనాడు పోలింగ్ నిర్వహించడానికి, బుధవారం సాయంకాలానికి ఆయా పోలింగ్ స్టేషన్లకు పోలింగ్ టీమ్లు చేరుకున్నాయి. జిల్లాలోని 19 నియోజక వర్గాల ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు ఇవిఎమ్లు మరియు సిబ్బంది రవాణా ఉదయం 9గంటల నుండి మొదలైయింది. ఆయా నియోజక వర్గాలలో రూట్ లు వారిగా ఏర్పాటు చేసిన బస్సుల్లో పోలింగ్ పార్టీలను పోలింగ్ స్టేషన్లకు తరలించారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద ఇవిఎమ్లు సిబ్బంది తరలింపు కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసారు. కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించిన కలెక్టర్ కార్తికేయమిశ్రాః- కాకినాడ కలక్టరేట్ లోని కంట్రోల్ రూమ్లో నియోజక వర్గాల వారిగా ఇవిఎమ్లు మరియు సిబ్బంది రవాణాను వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలక్టర్ కార్తికేయమిశ్రా బుధవారం పరిశీలించారు. ఈ మేరకు ప్రతీ నియోజక వర్గ కేంద్రాన్ని వెబ్ కాస్టింగ్ కోసం అనుసంధానం చేసారు. ఈ సందర్బంగా కలక్టర్ కార్తికేయమిశ్రా మాట్లాడుతూ బుధవారం ఉదయం నుండి ఆయా నియోజక వర్గాలలో పోలింగ్ కేంద్రాలకు ఇవిఎమ్ లు మరియు పోలింగ్ సిబ్బంది తరలింపు మొదలైయిందని, మద్యాహ్నం నాటికి సిబ్బంది అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని అన్నారు. అదే విధంగా పోలింగ్ నిర్వహించే సిబ్బందికి ఆహార పంపిణీ ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 1437 సమస్యత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ తోపాటు మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించడం జరిగిందని అన్నారు. ఏజెన్సీలోని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని కలక్టర్ తెలిపారు. ఇవిఎమ్లు, వివిపాట్ ల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించడం కోసం 70మంది బెల్ ఇంజనీర్ల సేవలను వినియోగిస్తున్నామని అన్నారు. ప్రతి నియోజక వర్గానికి ముగ్గరు 3 ఇంజనీర్లు అందుబాటులో వుంటారని, ఏజెన్సీ ప్రాంతానికి 9మంది ఇంజనీర్లను పంపుతున్నామని కలక్టర్ తెలిపారు.

ఉదయం 5.30గంటలకే మాక్ పోలింగ్ :- ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం ఉదయం ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5.30గంటలకే మాక్ పోలింగ్ నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో పార్లమెంటు మరియు అసెంబ్లీ నియోజక వర్గాల మాక్ పోల్ నిర్వహించడం మరియు వాటిని క్లియర్ చేసి పోలింగ్ నిర్వహించవలసి వున్నందున, ఈ సమయాన్ని ఉదయం 5.30కే నిర్ణయించారని కలక్టర్ తెలిపారు. కాకినాడ నియోజక వర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటరు పరిశీలించిన కలక్టర్ :- బుధవార ఉదయం మెక్లారిన్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కాకినాడ సిటీ నియోజక వర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలక్టర్ కార్తికేయమిశ్రా పరిశీలించారు. ఈ సెంటరులో ఎన్నికల సామాగ్రి పంపిణీ రూట్లు వారిగా ఇవిఎమ్లు, సిబ్బంది రవాణాను, కలక్టర్ స్వయంగా పరిశీలించారు. కలక్టర్ వెంట రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషన్ సుమిత్ కుమార్ గాంధీ, కాకినాడ నియోజకవర్గ అధికారిణి ఆర్ డిఓ జి.రాజకుమారి ఉన్నారు.

# రామరాజ్యం రావాలి

## - తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం: రామరాజ్యం కోరుకుంటారే తప్పా రావణరాజ్యం కోరుకోరని తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ప్రజలు తమ అమూల్యమైన ఓటు అందరూ వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

ఈవేళ జరుగుతున్న పోరాటంలో నీతికి - అవినీతికి, న్యాయానికి - అన్యాయానికి, ధర్మానికి - అధర్మానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో నీతికి, న్యాయానికి, ధర్మానికి పాటుపడుతున్న వ్యక్తులను గెలిపించాలని ప్రజలకు మనవి చేశారు. ప్రజలను తెలుగుశక్తి కోరేదొకటే దయచేసి మనింట్లో శుభకార్యాలు చేసుకున్నప్పుడు ఎలాగైతే పదిమందిని పిలుస్తామో ఈ వేళ మీరందరూ ప్రజలను చైతన్యవంతం చేసి ఓటింగ్ శాతం (90%) జరిగేలాగా కృషి చేయాలని తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ కోరారు.

**నోటు కోసం ఓటు వేయకండి - మంచి ప్రతినిధి కోసం ఓటు వేద్దాం.**

తెలుగుతల్లి సాక్షిగా నిలపెడదాం... ఈనాడు తెలుగువారి ఆత్మ గౌరవం! ...

స్వతంత్ర్య పోరాటం కోసం ఆనాడు ప్రజలు స్వాతంత్ర్యం రావాలని, స్వార్థం నశించాలని, కుల, మత, వర్గ, వర్ణ విబేధాలు పోవాలని, అంటరానితనం నిర్మూలించాలని ఎలాగైతే పోరాడారో ఈనాడు విడిపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపథంలో నడవాలంటే సమర్థవంతమైన నాయకులను ఎన్నుకొంటే మనమందరం ముందు తరాలకు మంచి భవిష్యత్తు ఇచ్చినవాళ్లమవుతామని తెలియజేస్తున్నాను.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

## - నిఘా నేత్రాలతో పహారా ...


ఎన్నికల సిబ్బందికి సూచనలు ఇస్తున్న రిటర్నింగు అధికారులు

చోడవరం : సార్వత్రిక ఎన్నికలకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చోడవరం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి డి.మనోరమ బుధవారం స్థానిక విలేఖరులకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు రెండు లక్షల పదివేల మూడువందల ఓటర్లున్నారని, 243 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు. మొత్తం 23 రూట్లు ఏర్పాటు చేసామని, ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు పి.ఓ, ఏ.పి.ఓలతో ఐదుగురు సిబ్బందిని కేటాయించామన్నారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలను అనుసరించి సాయుధ బలగాలు మరియు 144 సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల దూరంలో విస్తృత పోలీస్ పహారా, సీసీ కేమెరాలు ఏర్పాటు చేసామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సాయుధబలగాలకు జిల్లా ఎస్పీ అన్ని ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. అలాగే ఎన్నికల్లో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే ఎన్నికల అధికారిణి ఫోన్ నెం. 8897009072 కు ఫిర్యాదు చేయవచ్చునని, అదే ఫోన్ నెం.కు వాట్సాప్ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ రిటర్నింగు అధికారి పి.గోపాలరావు, ఏ.ఆర్వో బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 19 ఏళ్లు వేచి చూశారు.. లాభంలేదని, గ్రామస్థులే కొండపై నుంచి రోడ్డేసుకున్నారు



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని చమోలీ జిల్లా సయూరిమల్లి గ్రామానికి చెందిన వారు కొండ ప్రాంతం నుంచి రోడ్డు వేసుకున్నారు. దాదాపు 19 ఏళ్ల పాటు ప్రభుత్వాల సాయం కోసం ఎదురు చూశారు. కానీ లాభం లేదు. చివరకు గ్రామస్థులే కలిసి ఆ కొండ ప్రాంతం నుంచి తమ గ్రామానికి కచ్చా రహదారిని వేసుకున్నారు. బీహార్‌కు చెందిన దర్శన్ మాంఝీ అనే వ్యక్తి ఏళ్ల తరబడి కష్టపడి ఓ పెద్ద కొండను తవ్వేసి తమ గ్రామంలోకి రవాణా సౌకర్యాలు కల్పించాడు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సయూరిమల్లి గ్రామస్థులు ఈ పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభించి రెండు వారాలు అవుతోంది. ఇప్పటి వారు 150 మీటర్ల రోడ్డు పనులు పూర్తి చేశారు. తమ గ్రామం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ప్రభుత్వం రోడ్డు నిర్మిస్తుందని దాదాపు ఇరవై ఏళ్లుగా ఆ గ్రామస్థులు వేచి చూస్తున్నారు. కానీ ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం కాలేదు. ముఖ్యమంత్రులు హామీ ఇచ్చారు కానీ ముందుకు కదల్లేదు. దీంతో కచ్చా రోడ్డు నిర్మించుకోవాలని గ్రామస్థులు నిర్ణయానికి వచ్చారు. ఈ రోడ్డు నిర్మాణానికి సమయం, ఖర్చు అవుతుంది.

కాబట్టి గ్రామస్తులు పార, కొడవలి, గునపం పట్టి ప్రతిరోజు కాసేపు పని చేసి రోడ్డు పనులు చేసుకుంటున్నారు. రోడ్డు సదుపాయం లేకుంటే తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, తమ గ్రామంలో వందకు పైగా కుటుంబాలు ఉంటాయని, ఆసుపత్రికి వెళ్లాలన్నా, పాఠశాలలకు వెళ్లాలన్నా తమకు ఇబ్బంది అవుతోందని చెప్పారు. ఈ కారణంగా ఇప్పటికే గ్రామం నుంచి 50 కుటుంబాలు మరో ప్రాంతానికి తరలి వెళ్లాయన్నారు. ఆసుపత్రులకు వెళ్లాలంటే మరీ ఇబ్బంది అవుతోందన్నారు.

# అంధుల 'ఆశా'కిరణం చంద్రశేఖర్

## వెలుగులు కురిపిస్తున్న చంద్రశేఖర ప్రస్థానం

## పుస్తకావిష్కరణ సభలో చాగంటి

కాకినాడ: తన జీవితంలో జరిగిన సుఖదుఃఖాలను గంపెడు శోకాన్ని తట్టుకుంటూ ముందుకు సాగే వ్యక్తే...నిజమైన మహానుభావుడని ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరావు పేర్కొన్నారు. కాకినాడలోని ఐఎంఏ హాల్లో సంక్రాంతి ఫౌండేషన్ అధినేత, కిరణ్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆత్మ కథ పుస్తకం' ఆశా కిరణాన్ని 'చాగంటి కోటేశ్వరరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమాన ప్రయాణంలో టెర్రరిస్టుల ఘాతుకానికి జల సమాధి అయిపోయిన భార్య ఇద్దరు పిల్లల మృతితో పూర్తిగా నిరాశ లోకి వెళ్లిపోయిన చంద్రశేఖర్... తిరిగి తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేయడం ఎంతో ముదావహం అన్నారు. పూర్తి త్యాగ మయం అయిన చంద్రశేఖరుని జీవితం నేటి, భావితరాలకు ....స్ఫూర్తి దాయకమన్నారు. రచయితలు వాడ్రేవు వీరలక్ష్మి దేవి, మురళి శంకర్ ,ఆత్మకథ అనువాదకుడు గొడవర్తి సత్యమూర్తి తదితరులు మాట్లాడుతూ తనకు కలిగిన దుఃఖాన్ని వ్యక్తిగత అనుభవించిన చంద్రశేఖర్ .....ఆ దుఃఖాన్ని మరిచిపోతూ తన కుటుంబ సభ్యులను అను క్షణం గుర్తుంచుకుంటూ ....సేవా రంగం లోకి ప్రవేశించిన చంద్రశేఖరుని జీవితం నిజమైన ఆశా కిరణం అన్నారు. శారద విద్యా నిలయం



ద్వారా విద్యనీ , కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా లక్షలాది మందికి చూపును ప్రసాదిస్తూ ముందుకు సాగుతున్న సేవా తత్పరుడు చంద్రశేఖర్ జీవితాన్ని అందరూ అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావును సభికులు ఘనంగా సత్కరించారు.

# పదేళ్ల పాటు హెటాటల్లో ఆదివారాలు పని: పనిమనిషికి రూ.152 కోట్లు చెల్లించలాని కోర్టు ఆదేశం

ఫ్లోరిడా: ఆదివారం నాడు సెలవు ఇవ్వకుండా పది సంవత్సరాలు ఓ మహిళతో పని చేయించుకున్న ఫ్లోరిడాలోని ఓ హెటాటల్‌కు న్యాయస్థానం షాకిచ్చింది. ఈ పదేళ్లకు గాను బాధిత మహిళకు 21.5 మిలియన్ డాలర్లు చెల్లించాలని హెటాటల్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. అంటే దాదాపు 152 కోట్లకు పైగా చెల్లించాలని ఆదేశించింది. ప్రార్థనా మందిరానికి వెళ్లడం కోసం వరుసగా ఆదివారాలు ఆ మహిళ హెటాటల్ విధులకు గైర్హాజరయింది. దీంతో హెటాటల్ బాస్ ఆమెను తొలగించింది. దీనిపై సదరు మహిళ న్యాయపోరాటం చేసి గెలిచింది. ఆ మహిళ హెటాటల్లో డిష్ వాషర్‌గా పని చేసేది. ఆ హెటాటల్లో పని చేసే ఆ మహిళ పేరు మేరీ జీన్ పీరే. అరవయ్యేళ్ల వయస్సు ఉంది. ఆమె మియామీ పరిసరాల్లోని హెటాటల్లో పని చేస్తోంది. ఆమె ఆదివారాల్లో తప్ప మిగతా రోజుల్లో క్రమం తప్పకుండా పనికి వెళ్ళేది. ఆదివారాల్లో ప్రార్థనా మందిరంలో పని చేస్తుంది. తొలుత హెటాటల్ సిబ్బంది ఆమెకు ఆదివారం సెలవు ఇచ్చారు. కానీ ఆ తర్వాత హెటాటల్లోని మేనేజర్ ఆమెకు ఆదివారం సెలవు ఇవ్వడం మానేశాడు. పదేళ్ల పాటు ఆదివారాలు పని చేసింది ఆదివారం కూడా పనికి రావాలని మేనేజర్ చెప్పగా, పనిమనిషి అంగీకరించలేదు. మేనేజర్ కూడా అస్సలు అంగీకరించలేదు. దీంతో పదేళ్ల పాటు ఆమె ఆదివారాలు కూడా పని చేసింది. మధ్యలో కొన్ని కారణాల వల్ల తోటి సిబ్బంది సాయంతో ఆదివారం సెలవు తీసుకున్నది. ఈ విషయం తెలిసి, మేనేజర్ ఆమెను ఉద్యోగం నుంచి తొలగించాడు. హెటాటల్ సిబ్బంది అవమానించారని దీంతో మేరీ ఉద్యోగ కమిషన్‌ను ఆశ్రయించారు. మతం పట్ల తనకున్న నమ్మకాలను హెటాటల్ సిబ్బంది అవమానించారని ఫిర్యాదు చేసింది. తమ హెటాటల్‌లో పని చేస్తున్న ఇతర సిబ్బందికి అన్ని విషయాల్లో మద్దతు తెలుపుతున్న యాజమాన్యం ఆమె విషయంలో మాత్రం వ్యతిరేకత చూపారని ఆమె లాయర్ కోర్టుకు తెలిపారు. కోర్టు తాజా తీర్పు ఈ కేసు కొన్నేళ్లు కొనసాగింది. ఫ్లోరిడాలోని ఫెడరల్ కోర్టు తాజాగా తీర్పు చెప్పింది. మేరీ మనోభావాలను దెబ్బతీసినందుకు ఎగ్గొట్టిన జీతం మొత్తంతో కలిపి హెటాటల్ యాజమాన్యం 21.5 మిలియన్ డాలర్లకు పైగా చెల్లించాలని ఆదేశించింది.

# రామ్‌తో రొమాన్స్



సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాల్లో గ్లామర్ తళుకులతో ఆకట్టుకున్నది బాలీవుడ్ సొగసరి నిధి అగర్వాల్. తాజాగా ఆమె తెలుగులో మరో చక్కటి అవకాశాన్ని సొంతం చేసుకున్నది. హీరో రామ్‌తో రొమాన్స్ చేయనున్నది. రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ఇస్మార్ట్ శంకర్. ఈ సినిమాలో నిధి అగర్వాల్‌ను కథానాయికగా ఎంపిక చేసినట్లు చిత్రబృందం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఇస్మార్ట్ కుటుంబంలోకి నిధికి స్వాగతం అని ట్విట్టర్ ద్వారా ఛార్మి పేర్కొన్నారు. నిధి అగర్వాల్ త్వరలో ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొననున్నది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ ఇటీవల ప్రారంభమైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో హీరో రామ్‌పై పోరాట ఘట్టాలను చిత్రీకరిస్తున్నారు. పూరి జగన్నాథ్, ఛార్మి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మే నెలలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# చిత్రభాను

# సమంత ఫిదా అయిపోయిందిగా..

## నా ఫేవరేట్ హీరో అంటూ..!





అక్కినేని సమంత ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉంటోంది. సమంత కెరీర్ ఆరంభం నుంచి గమనిస్తే ఆమె గ్లామర్ పాత్రలు చేస్తూనే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలపై కూడా ద ృష్టిపెడుతూ వచ్చింది. సమంత నటించిన అత్యధిక చిత్రాలు ఘనవిజయాలు సాధించడంతో సౌత్ లో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. తాజాగా సమంత మరో హీరోయిన్ ని ప్రశంసలతో ముంచెత్తింది. మణికర్ణిక చిత్రం మంచి టాక్ తో దుసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఇంతకీ సమంత మణికర్ణిక చిత్రం గురించి, కంగనా రనౌత్ గురించి ఏం మాట్లాడిందో ఇప్పుడు చూద్దాం!

సమంత తాజాగా మణికర్ణిక చిత్రాన్ని చూసింది. కంగనా రనౌత్ ఈ చిత్రంలో ఝాన్సీ లక్ష్మీబాయి పాత్రలో టైటిల్ రోల్ పోషించిన సంగతి తెలిసిందే. కంగనా నటనకు అద్భుతమైన ప్రశంసలు దక్కుతున్నాయి. సమంత మణికర్ణిక చిత్రం గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. మణికర్ణిక ఝాన్సీకి రాణి. కంగనా రనౌత్ మన హ ృదయాలు గెలుచుకున్న రాణి అంటూ సమంత పోస్ట్ చేసింది. కంగన రనౌత్ నా ఫేవరెట్ హీరో అంటూ ప్రత్యేకంగా కామెంట్ చేసింది. క్రిష్, కంగనా రనౌత్ ఇద్దరూ మణికర్ణిక చిత్రానికి క్రిష్, కంగనా రనౌత్ ఇద్దరూ దర్శత్వం వహించారు. చాలా భాగం షూటింగ్ ముగిసిన తర్వాత కథ విషయంలో క్రిష్, కంగనా మధ్య విభేదాలు తలెత్తాయి. దీనితో క్రిష్ షూటింగ్ చివర్లో మణికర్ణిక చిత్రం నుంచి తప్పుకున్నాడు. మిగిలిన భాగానికి కంగన రనౌత్ దర్శకత్వం వహించింది.ఝాన్సీ లక్ష్మిబాయి పాత్రలో కంగనా రనౌత్ పవర్ ఫుల్ నటన కనబరిచినట్లు ప్రేక్షకులు, సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద జోరు మణికర్ణిక చిత్రం బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ చిత్రం నాలుగు రోజుల్లో 47 కోట్ల వరకు వసూళ్లు రాబట్టింది. మణికర్ణిక చిత్ర వసూళ్లు సోమవారం కూడా స్ట్రాంగ్ గా ఉన్నాయి. కంగనా రనౌత్ కు బాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. దీనితో కంగనా సోలో హీరోయిన్ గా లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు ఎక్కువగా చేయాలని భావిస్తోంది. విజయేంద్ర ప్రసాద్ ఈ చిత్రానికి బాహుబలి రచయిత విజయేంద్ర ప్రసాద్ కథ, స్క్రీన్ ప్లే అందించారు. ఈ చిత్రంలో సోనూసూద్ పోషించిన పాత్ర విషయంలో కంగనా, క్రిష్ మధ్య విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరుగుతోంది. మణికర్ణిక చిత్రం జనవరి 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగులో కూడా ఈ చిత్రాన్ని విడుదల చేశారు. సమంత కంగనా రనౌత్ నా ఫేవరెట్ హీరో అని కామెంట్ చేయగా.. అంతకు ముందే రాంగోపాల్ వర్మ మణికర్ణిక చిత్రం గురించి మాట్లాడుతూ స్టార్ హీరోలంతా కంగనా రనౌత్ ముందు హీరోయిన్లుగా మారిపోయారని కామెంట్ చేశాడు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లాలో మొత్తం 35,78,458 ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు 4,058

## పోలింగ్ సిబ్బంది 22,769, మైక్రో అబ్జర్వర్లు 2130





విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది. ఆంధ్రాయూనివర్శిటీ గ్రౌండ్ నుండి ఎన్నికల విధులను నిర్వహించడానికి సిబ్బంది తమకు అప్పజెప్పిన పోలింగ్ సామాగ్రిని తీసుకొని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలక్టర్ కె.బాస్కర్ పర్యవేక్షణలో ఏర్పాట్లన్ని వేగవంతంగా జరిగిపోతున్నాయి.

11వ తేదీ గురువారం ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు, అరకు , పాడేరు నియోజక వర్గాల్లో ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు ఎన్నికల ప్రక్రియ జరగనున్నది. ఏజెన్సీ మండలాలలో సమస్యాత్మక, ఎల్ డబ్ల్యూఇ ప్రభావిత కేంద్రాలు, ఆంధ్రా ఒడిస్సా సరిహద్దుల్లో గల పోలింగ్ కేంద్రాలకు గ్రేహౌండ్స్, సిఆర్ఫ్, స్టేట్ ప్రత్యేక దళాల సహకారంతో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటుచేయడం జరిగింది.

జిల్లాలో మొత్తం 35,78,458 మంది ఓటర్లు కాగా వారిలో 17,75,630 మంది పురుషులు, 18,02,631 మంది స్త్రీలు, 197 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, అరకు పార్లమెంటు నియోజక వర్గాలకు 34 మంది , 15 శాసన సభ నియోజక వర్గాలకు 176 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.



జిల్లా వ్యాప్తంగా 4058 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగింది. వీటిలో అరకు, పాడేరు నియోజక వర్గాల్లో 614, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 1053 మొత్తం 1667 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగింది.

పోలింగ్ విధులకు సిబ్బంది సంబందించి 399 మంది సెక్టోరల్, 399 రూట్ అధికారులు, 4553 పిఓలు, 4553 ఏపిఒలు, 13,663 ఒపిఒలు, 2130 మంది మైక్రో అబ్జర్వర్లు విధుల్లో పాల్గొంటున్నారు.

పోస్టల్ బ్యాలెట్ కు సంబందించి ఓటు హక్కు వుండి ధరకాస్తు చేసుకున్న ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు 11,454 పోస్టల్ బ్యాలెట్లను మంజూరు చేయడం జరిగింది.

ఇవియంలకు సంబందించి విశాఖ, అనకాపల్లి, అరకు పార్లమెంటు నియోజక వర్గాలకు సంబందించి 4058 బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్లు సిద్ధం చేసారు. 15 అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబందించి 4329 బ్యాలెట్ యూనిట్లు, 4058 వివిప్యాట్లను సిద్ధంచేసారు. అంతేకాకుండా ప్రతీ పోలింగ్ కేంద్రానికి అదనంగా యూనిట్లను రిజర్వు లో ఉంచడం జరిగింది.

ఎక్స్ పెండిచర్ మోనిటరింగ్ కమిటీ తనిఖీలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రూ.8,13,48,354/- నగదును, 62,164 లీటర్ల మద్యాన్ని నోడల్ అధికారుల బృందం సీజ్ చేయడం జరిగింది.



ఎంసిసి తనిఖీలలో భాగంగా 19 వయోలేషన్ కేసులను నమోదుచేయగా వాటిలో 13 కేసులు పరిష్కారం కాగా 6 కేసులు పెండింగ్ లో ఉన్నాయి.

జిల్లా వ్యాప్తంగా 44, 237 మంది దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్ సౌకర్యం, వీల్ చైర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వారు పోలింగ్ కేంద్రాలకు రావడానికి ఇబ్బంది పడకుండా ఉచితంగా ఆటోలను అందుబాటులో ఉంచడం జరిగింది. అంధులు ఓటువేసేందుకు వీలుగా డమ్మీ బ్రెయిలీ బ్యాలెట్ పేపర్ ఏఓ వద్ద అందబాటులో ఉంచడం జరిగింది.

## తెదేపా నేతలే లక్ష్యంగా ఐటీ దాడులు

- ఎన్నికల కోడ్‌ను ఎందుకు విస్మరిస్తున్నారు?
- మంత్రి నారా లోకేశ్ విమర్శ

అమరావతి: తెదేపా నేతలే లక్ష్యంగా ఐటీ దాడులు చేయడం దేనికి సంకేతమని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వేళ ఎన్నికల సంఘం వ్యవహార శైలిపై ఆయన ట్విటర్‌లో స్పందించారు. ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును ప్రజలంతా గమనిస్తున్నారని, తెదేపా చేసిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ప్రతిపక్షాల ఆరోపణలపై అతిగా స్పందించడం వెనుక ఎవరు ఉన్నారని ప్రశ్నించారు. పార్టీలను సమానంగా చూడాలన్న ఎన్నికల కోడ్‌ను ఎందుకు విస్మరిస్తున్నారని ఈసీని నిలదీశారు.




## రఫేల్ అంశంలో కేంద్రానికి ఎదురుదెబ్బ

### రివ్యూ పిటిషన్లు విచారిస్తామన్న సుప్రీంకోర్టు

దిల్లీ: రఫేల్ అంశంపై సుప్రీంకోర్టులో కేంద్రానికి ఎదురుదెబ్బ తగిలింది. రఫేల్ తీర్పును పునః సమీక్షించాలంటూ దాఖలైన రివ్యూ పిటిషన్లపై కేంద్రం లేవనెత్తిన ప్రాథమిక అభ్యంతరాలను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. రివ్యూ పిటిషనర్లు దాఖలు చేసిన పత్రాల మెరిట్ ఆధారంగా కేసు విచారణ జరుపుతామని కోర్టు స్పష్టం చేసింది. విచారణ తేదీని త్వరలోనే నిర్ణయిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. రఫేల్ ఒప్పందంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కేంద్ర ప్రభుత్వానికి క్లీన్‌చిట్ ఇస్తూ గతేడాది డిసెంబరు 14న సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఒప్పందాన్ని సవాల్ చేస్తూ దాఖలైన అన్ని పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. అయితే ఈ తీర్పుపై మరోసారి సమీక్ష జరపాలని కోరుతూ ప్రశాంత్ భూషణ్, అరుణ్ శౌరీ, యశ్వంత్ సిన్హా న్యాయస్థానంలో రివ్యూ పిటిషన్లు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా రఫేల్ ఒప్పందానికి సంబంధించి కొన్ని కీలక పత్రాలు బహిర్గతమయ్యాయి. వీటిని ది హిందూ పత్రిక ప్రచురించగా ఆ పత్రాలను రివ్యూ పిటిషనర్లు కోర్టుకు సమర్పించారు. ఈ పత్రాల ప్రాతిపదికన విచారణ జరపాలని కోరారు. అయితే దీనిపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. రక్షణశాఖ నుంచి ఆ పత్రాలను దొంగలించి వాటి ఫొటో కాపీలను కోర్టుకు ఇచ్చారని, వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్రం కోరింది. అలా అక్రమ మార్గంలో తీసుకొచ్చిన పత్రాల ఆధారంగా తీర్పును రివ్యూ చేయడం సరికాదని పేర్కొంది. వాదోపవాదాలు విన్న అనంతరం కేంద్రం లేవనెత్తిన ప్రాథమిక అభ్యంతరాలను న్యాయస్థానం కొట్టివేసింది. పిటిషనర్లు దాఖలు చేసిన పత్రాల మెరిట్ ఆధారంగా రివ్యూ పిటిషన్లపై విచారణ జరిపేందుకు న్యాయస్థానం అంగీకరించింది.

### లోకకళ్యార్థమై పీఠప్రాంగణంలో

## రాజశ్యామలా యాగం



పెందుర్తి: జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి సమక్షంలో ఉత్తరపీఠాధి పతి శ్రీ బాలస్వామి అధర్యంలో గత మూడు రోజులు పీఠప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ రాజ శ్యామలా యాగం బుధవారం పూర్ణహుతితో ముగి సింది.

ఈ మూడురోజులు ఆస్థాన పండితుడు కృష్ణశర్మ వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన నిష్ణాతు లైన పండితులచే పూజ్యస్వామిజీ సమక్షంలో ఈ యాగం నిర్వహించారు. ఈ సందర్భముగా పూజ్య స్వామిజీ అనుగ్రహభాషణం చేస్తూ లోకకళ్యార్థమై ఈ రాజశ్యామలా యాగం నిర్వహించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో పీఠం ధర్మాధికారి శ్రీ కామేశ్వర శర్మ మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నోటుతో ఓటు!?

### నగర శివారులో నగదు పట్టివేత

### రూ. 1.98 కోట్లు స్వాధీనం

విజయవాడ: ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలిస్తుండగా విజయవాడ శివారులో భారీగా నగదు పట్టుబడింది.

ఎనికేపాడులో వద్ద పోలీసుల తనిఖీల్లో రూ.1.98 కోట్లు దొరికింది. మంగళవారం అర్ధరాత్రి సిమెంట్ బస్తాల దిగువన తరలిస్తుండగా ఈ మొత్తాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విజయవాడ నుంచి ఏలూరుకు నగదు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో తాడిగడప వంద అడుగుల రోడ్డులో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ నగదు ఎవరిది? అనే వివరాలు తెలియాల్సి ఉంది. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

పోలింగ్‌కు కొన్ని గంటల ముందు ఇంత మొత్తంలో నగదు లభించడం కలకలం రేపింది. ఇంతకీ ఈ నగదు ఎవరు? ఎక్కడికి తరలిస్తున్నారో పోలీసులు విచారించి ఆరా తీస్తామని తెలిపారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com